# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 256 | హైదరాబాద్ | సోమవారం | 30- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


## అంగరంగ వైభవంగా
# మల్లన్న కళ్యాణం

### కొమురవెల్లికి పోటెత్తిన భక్తులు



2 లో

## 'మన్ కీ బాత్'లో అక్కినేని నాగేశ్వరరావును
# గుర్తుచేసుకున్న మోదీ

- ప్రతి నెల చివరి ఆదివారం ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమం
- తాజా ఎపిసోడ్‌లో సినిమా రంగం గురించి మాట్లాడిన ప్రధాని
- తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీ ప్రముఖుల పేర్ల ప్రస్తావన

**ఢిల్లీ,డిసెంబర్29(ప్రజాక్షేత్రం):**

ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్' లో ప్రధాని నరేంద్ర మోదీ దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును ప్రస్తావించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన కృషిని కొనియాడారు.తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు,విలువలను చూపిస్తూ టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు.ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం నిర్వహిస్తారనే విషయం తెలిసిందే.తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు.వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు.ప్రధాని తన ప్రసంగంలో తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీరంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు.రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.



## మాజీ ఎంపీ ఆరోగ్య పరిస్థితిని
# తెలుసుకున్న కేటీఆర్



**హైదరబాద్,డిసెంబర్29(ప్రజా క్షేత్రం):**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్ మాజీ ఎంపీ మంద జగన్నాథం నీమ్స్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా ఆదివారం మాజీ మంత్రి కేటీఆర్

మిగతా 2లో...

# కన్హా శాంతి వనంను సందర్శించిన సీఎం

**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

నందిగామ - కన్హా శాంతి వనంను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదివారం సందర్శించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా గ్రామంలోని కన్హా శాంతివనంలో చిన్నారులు, విద్యార్థులకు అందించే సాఫ్ట్ స్కిల్స్ కు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్ ను అక్కడి విద్యార్థులు ప్రదర్శించడం చూసి ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఇలాంటి స్కిల్స్ ను ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్ లోనూ అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అనంతరం కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్‌ను సందర్శించారు. వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన

మిగతా 2లో...



# తెలంగాణ పోలీస్ లోగో మారింది




**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

రాష్ట్ర సర్కార్ తెలంగాణ పోలీస్ శాఖ అధికారిక చిహ్నంలో మార్పులు చేసింది. రాష్ట్ర పోలీస్ శాఖ కొత్త లోగోను విడుదల చేసింది. గతంలో ఉన్న లోగోలో "తెలంగాణ స్టేట్ పోలీస్" తొలగించి "తెలంగాణ పోలీస్" పేరుతో కొత్త లోగోను విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ పోలీస్ ట్విట్టర్ ఖాతాలో ఆదివారం కొత్త లోగోను పోస్ట్ చేసింది.

## తెలంగాణ టీడీపీ కోసం
## మాస్టర్ ప్లానిచ్చిన పీకే,రాబిన్ శర్మ?



**హైదరబాద్,డిసెంబర్29(ప్రజా క్షేత్రం):**

తెలంగాణలో టీడీపీని మళ్లీ బలోపేతం చేయాలన్న ఆలోచనలో చంద్రబాబు, లోకేష్ ఉన్నట్లుగా తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇటీవల ప్రశాంత్ కిషోర్ తో పాటు, షోటైమ్ రాబిన్ శర్మ కూడా చంద్రబాబు, లోకేష్‌లకు ప్రజెంటేషన్ ఇచ్చారని చెబుతున్నారు. గత కొంత కాలంగా తెలంగాణలోని రాజకీయ పరిస్థితుల్ని అంచనా వేసి.. టీడీపీపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకుని ఈ నివేదికను రెడీ చేసినట్లుగా చెబుతున్నారు.తెలంగాణ బీసీ వర్గాల్లో టీడీపీపై ఇంకా సానుభూతి ఉందని.. వారు టీడీపీ చేసిన మేలును మర్చిపోలేదని రిపోర్టు వెల్లడించినట్లుగా తెలుస్తోంది. మహబూబ్ నగర్ నుంచి కార్యాచరణ ప్రారంభించాలని వారు రోడ్ మ్యాప్ కూడా ఇచ్చినట్లుగా చెబుతున్నారు. వచ్చే కొద్ది రోజుల్లో కొంత మంది కీలక నేతల్ని చేర్చుకోవాలని

మిగతా 2లో...

## తెలంగాణలో శాంతి భద్రతలు
# అదుపులోనే ఉన్నాయి

### - రాష్ట్ర డీజీపీ జితేందర్



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని రాష్ట్ర డీజీపీ జితేందర్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వార్షిక క్రైమ్ రేట్ నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది

మిగతా 2లో..

## తెలంగాణలో
# తీవ్ర విషాదం..

### - ఇద్దరు కానిస్టేబుళ్లు ఆత్మహత్య



2 లో

# బీఆర్ఎస్ ఆట మొదలైంది ఇక కాంగ్రెస్,బీజేపీలను వెంటాడుతాం-కవిత

**నిజామాబాద్, డిసెంబర్:29(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఇందల్వాయి టోల్ గేట్ నుండి నిజామాబాద్ జిల్లా కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చింది.అధికార పార్టీ హామీలు నెరవేర్చేంతవరకు వారిని ఎక్కడికక్కడ నిలదీయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ, బోనాలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు.కేంద్రంలోని బీ జే పీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు సబ్బండవర్గాలను మోసం చేశాయని ఆమె ఆరోపించారు.కేసీఆర్ ను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక నాపై, రామన్న పై తప్పుడు కేసుల తో కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మాది కేసులకు భయపడే రక్తం కాదని, భయపెట్టే రక్తం అని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.నేను నిజామాబాద్ బిడ్డను కేసులకు భయపడే ప్రసక్తే లేదని ప్రజల కోసం పోరాడుతానని ఆమె స్పష్టం చేశారు.నిజామాబాద్ ప్రజల అండదండలు ఉన్న నిప్పులాంటి మనిషినని మీ ఆశీర్వాదం ఉన్నంతవరకు ఏ కేసు ఏం చేయదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అనేక హామీలతో అధికారాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను, మహిళలను, రైతులను మోసగించిందన్నారు. ఉచిత బస్సు హామీతో బస్సుల సంఖ్యను తగ్గించారన్నారు. మహాలక్ష్మి పథకం కింద





2500 అమలు చేయడం లేదని, విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని మాట తప్పిందన్నారు.ప్రభుత్వ పర్యవేక్షణ లోపంతో వందలాది మంది గురుకులాల విద్యార్థులు చనిపోతున్నారని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శిష్యుడుగా రేవంత్ రెడ్డి తెలంగాణ సంస్కృతిపై దాడి చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇందులో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేసి కాంగ్రెస్ మాత విగ్రహం ఏర్పాటు చేయడం శోచనీయమన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ హయంలోని నోటిఫికేషన్ ల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేశారని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతుందని అన్నారు.హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వ్యక్తం అవుతుందని కవిత స్పష్టం చేశారు. మళ్లీ తెలంగాణరాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన ఉండి పోరాడుతామన్నారు. ఈ బహిరంగ సభలో బీఆర్ఎస్ నాయకులు కే ఆర్ సురేష్ రెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్న గారి జీవన్ రెడ్డి,బిగాల గణేష్ గుప్తా,శిల్ప రాజు, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో నియమ నిబంధనలు జారి చేసిన జిల్లా ఎస్పీ

**నల్గొండ,డిసెంబర్ 29(ప్రజాక్షేత్రం):**

నల్గొండ జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ డిసెంబర్ 31 న నిర్వహించుకునే  వేడుకలు జిల్లా ప్రజలు యువత శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం జరుపుకోవాలని ఒక ప్రకటనలో జిల్లా యస్.పి గారు తెలిపారు.డిసెంబర్ 31 వేడుకలు నిర్వహించుకునే ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసు వారి సూచనలు పాటించాలి, వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ప్రమాదాల కు దూరంగా ఉంటూ నిర్వహించుకోవాలని అన్నారు.మద్యం దుకాణాలు, వైన్ షాప్స్  రాత్రి 12.00 గంటల వరకు  బార్స్, రెస్టారెంట్స్ రాత్రి 1.00 గంట వరకు  ప్రభుత్వ%శీ% అనుమతించిన సమయపాలన పాటించాలి.31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము.మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిని అదుపులోకి  తీసుకుని కేసులు నమోదు చేసి కోర్టు లో హాజరు పరుస్తాము,అదేవిదంగా వాహనము సీజ్ చేయడం  లైసెన్స్ రద్దు చేయడం మరియు బైయిండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకోబడును.గంజాయి, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాలు సేవించే వారి పై ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.ట్రిబుల్ రైడింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు.మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తో  అక్రమ సిట్టింగులు,ఆరుబయట మద్యం సేవించడం,గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై షి టీం బృందాలు ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగు తుంది. ఆర్కెస్ట్రా,డి.జే లు,మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు.ముఖ్యంగా యువత పై కేసు నమోదు ఐతే భవిషత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు,ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవు, కావున యువత గమనించగలరు.మద్యానికి దూరంగా ఉండాలి



తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికేట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్యమైన కూడలిలలో  %జజ% కెమరాలు ఏర్పాటు లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నాము.పై సూచనలు పాటిస్తూ జిల్లా ప్రజలు మరియు యువత యొక్క అమూల్యమైన జీవితం ప్రమాదాల బారిన పడకుండా చూడడం పోలీస్ వారి బాధ్యత అని తెలిపారు.

## దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- హెచ్ఎం పై మూకదాడి మతోన్మాదుల ఆటవిక చర్య
- కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య.

**రంగారెడ్డి,డిసెంబర్ 29(ప్రజాక్షేత్రం):**



రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థినికి కాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడు పై 50 మంది మతోన్మాద దుండగులు దాడి చేసి కులం పేరుతో దూషించడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది తక్షణమే పాఠశాలపై ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యానికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్,ఉప్పలి మల్కయ్య పోలీసున్నతాధికారులను డిమాండ్ చేశారు.ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో అక్కడికి ఇక్కడికి  తిరగటం వల్ల 8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని కూర్చున్నాడు. అతని చూడక కాలు తాకడంతో కుటుంబ సభ్యులు మిగతా అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారికి విద్యార్థి సమాచారం అందించడంతో డిసెంబర్ 23న పాఠశాల పైకి ఒకేసారి అయ్యప్ప మాలలు వేసుకుని మరి కొంత మంది సివిల్ డ్రెస్ లో ఉన్నటువంటి మొత్తం 50 మంది జై శ్రీరామ్ జై అయ్యప్ప అనుకుంటూ ప్రదానోపాధ్యాయుడుపై దౌర్జన్యానికి పాల్పడ్డారని చెప్పార.పాఠశాల ఉపాధ్యాయులు ఎంత మేరకు నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధాన ఉపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్లు మొక్కించారు ఇది మతోన్మాదులు మనువాదులు చేసిన దుశ్చర్య అన్నారు.ఆచార్యదేవోభవ అని కొలిచే వారికి ఉన్మాదం తలకెక్కిందన్నారు తండ్రి కొడుకు కాళ్లు మొక్కడం ఎక్కడైనా చూసామా అనివారు  ప్రశ్నించారు? కాళ్లు మొక్కించే టైంలో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్ ఎంను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు. విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు  తక్షణమే జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్ చేసింది లేనట్లయితే తెలంగాణ రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని తెలిపారు. ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు పౌర సమాజం ఖండించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి ఇరుముడి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహణ



**మొయినాబాద్,డిసెంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

మండలంలోని యేన్కేపల్లి గ్రమంలో  అయ్యప్ప ఇరుముడి మహా పడిపూజ ఘనంగా జరిగింది. అయ్యప్ప ధర్మం పట్ల అంకితభావంతో పూజించబడ్డాడు నైతిక మరియు నైతిక జీవన విధానం,సైనిక నైపుణ్యాలు, ధైర్యమైన మరియు సాహసోపేతమైన యోగ యుద్ధ సామర్థ్యాలు శక్తివంతంగా ఉన్నప్పటికీ దుర్వినియోగం మరియు అనైతికంగా ఉన్నవారిని నాశనం చేయడంలో సహాయ పడతాడు.అయ్యప్ప స్వామి పూజా విధానం అయ్యప్ప స్వామిని ఆవాహన చేయడం మరియు మంత్రాలు, నామవేళిలు మరియు అర్చనలను పఠించడం ద్వారా జరుగుతుంది. శ్లోకాలు పఠిస్తూ, దీపాలు వెలిగించి నెయ్యిని స్వామికి సమర్పించి పడి పూజ చేయడం ద్వారా పూజ నెరవేరుతుంది. మహాభారతంలోని చారిత్రాత్మక కురుక్షేత్ర యుద్ధం పద్దెనిమిది రోజుల పాటు కొనసాగింది మరియు దానికి పద్దెనిమిది అక్షౌహిణి సైన్యాలు ఉన్నాయి.

మహాభారతంలో పద్దెనిమిది పర్వాలు ఉన్నాయి.భగవద్గీత మరియు వేదాలలో పద్దెనిమిది అధ్యాయాలు ఉన్నాయి. శబరి మాల ఆలయం చుట్టూ పద్దెనిమిది కొండలు మరియు పద్దెని మిది మెట్లు ఉన్నాయి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో  కెకె కృష్ణ గురు స్వామి మరియు యెలగని రమేష్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగ అయ్యప్ప స్వామి మహపడిపూజ నిర్వహించడం జరిగింది.అన్నదాత ప్రభువులు అమ్డాపుర్  సురేష్ ,అమ్డాపుర్ సునిల్.ఈ యొక్క మహా పడిపూజకు గ్రామంలోని భక్తులు మరియు ఇతర గ్రామాలనుండి పెద్ద సంఖ్యలో వేలాది మంది భక్తులు పాల్గొని పూజలో అయ్యప్ప ఆశీర్వాదం తీసుకున్నారు.

## మంగళవారం (31)న అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- అందరూ ఆహ్వానితులే.. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



**పెద్దేముల్ డిసెంబర్ 29(ప్రజాక్షేత్రం):**

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి తాండూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి భక్తులు, జనాలు భారీ సంఖ్య లో తరలివచ్చి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు.. కోటపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ పూజకు సంబంధించి.. స్థలం తాండూరు పట్టణంలో గల అయ్యప్ప నగర్ లోని అయ్యప్ప స్వామి ఆశ్రమంలో ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## ఇందూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 15 ప్రారంభం

- ఈ సీజన్లో అత్యధిక ధర పలికిన సన్ రైజర్స్ టీం ఆటగాడు ఆల్ రౌండర్ చంటీ 4700



**పెద్దేముల్ డిసెంబర్ 29(ప్రజాక్షేత్రం):**

ఇందూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 15 క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు టోర్నీ నిర్వాహకులు వెంకటేష్ ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఈ టోర్నమెంట్లో నాలుగు జట్లు పాల్గొననున్నట్లు వారు వెల్లడించారు. మండల వ్యాప్తంగా ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ టోర్నీలో పాల్గొనవచ్చునని స్పష్టం చేశారు. ప్రతి టీంలోఎవరైనా సరే నలుగురు ఆటగాళ్లు పాల్గొనడానికి అవకాశం ఉందని వారు తెలిపారు. అయితే ప్లేయింగ్ 11లో మాత్రం బయటి ఆటగాళ్లకు ఇద్దరికి మాత్రమే అవకాశం ఉండనున్నట్లు స్పష్టీకరించారు.ఈ టోర్నని జనవరి 11వ తేదీ నుండి ఇందూర్ గ్రామంలో నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 10వ తేదీ నాడు టోర్నీ నిర్వాహకులను సందర్శించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలు, చంటి, నరసింహులు, బాలరాజ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు


## అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారిణి రుక్మిణీకి ఘన సన్మానం



**పెద్దేముల్ డిసెంబర్ 29(ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారిణి, తెలంగాణ గురుకుల విద్యార్థి రుక్మిణిని.. మామిడిపూడి వెంకటయ్య, ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు %వీఎఫీ% - రామన్ మెగాసిస్ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ శాంత సిన్హా, జాతీయ కన్వీనర్ వెంకట్‌రెడ్డి ఆదివారం శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు వికారాబాద్ మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ ఆత్మీయ కలయిక సందర్భంగా తేజ ఫంక్షన్ హాల్లో విద్యార్థిని రుక్మిణిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవిష్యత్తులో అంతర్జాతీయంగా ఖోఖో లో రాణించి, దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వార సూచించారు. ఈ సందర్భంగా రుక్మిణిపై మొలక పుస్తకం ముఖచిత్రం రాయడం పట్ల మొలక స్పెషల్ కరస్పాండెంట్ వెంకట్ను అభినందించారు.ఈ క్రమంలోతెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవిందర్ గౌడ్, విద్యార్థినికి నగదు రూ.1000 ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు మురహరి,సోషల్ వర్కర్ కెవిఎం వెంకట్, క్రీడా పండితురాలు పుష్పలత, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్



**మునుగోడు,డిసెంబర్ 29(ప్రజాక్షేత్రం):**

రత్తిపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి వెంకటయ్య కు మునుగోడు శాసన సభ్యులు టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ద్వారా మంజూరు అయిన 16000/- రూపాయల  సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ అందచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి,మిల్క్ సొసైటి చైర్మన్ బొమ్మగొని స్వామి, తంగెళ్ళ అంజి రెడ్డి, బైకని స్వామి,చంద్ర రెడ్డి,పున్నాం వెంకటయ్య, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
సోమవారం 30 డిసెంబర్ 2024

# ప్రధానమంత్రి పర్యటనను అడ్డుకోండి

## - విశాఖ ప్రజలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు




**విశాఖపట్నం,డిసెంబర్ 29(ప్రజాక్షేత్రం):**

విశాఖ కేంద్రంగా పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయటానికి జనవరి 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం వస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మోడీ విశాఖకు వచ్చే ముందే స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తామని, సొంతగనులు కేటాయించి సామర్థ్యంతో ప్రభుత్వ ఆధీనంలోనే నడుపుతామని మోడీతో ప్రకటన చేయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని డిమాండ్ చేసారు.గతంలో అనేక సందర్భాల్లో ప్రధాని మన రాష్ట్రానికి వచ్చినప్పటికీ ఉక్కు పరిశ్రమపై స్పష్టమైన ప్రకటనేది చేయకుండా మోడీ తప్పించుకున్నారని విమర్శించారు.పెందుర్తి సుజాతనగర్‌లో జరుగుతున్న విశాఖ జిల్లా సిపిఎం 24వ మహాసభలకు ముఖ్యఅతిధిగా వచ్చిన ఆయన జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.గంగారావు, బి.జగన్, జిల్లా కమిటీ సభ్యులు బి రమణి, బి వెంకటరావు లతో కలిసి విలేఖర్లతో మాట్లాడుతూ నరేంద్రమోడీ వచ్చినప్పుడల్లా మౌనంగా ఉంటూ ప్రైవేటీకరణకు కావలసిన పనులన్నీ చాప కింద నీరులా చేసుకుంటూ పోతున్నారని విమర్శించారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు మాత్రం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు.ఇది తగదన్నారు.ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధానమంత్రిని కలిసిన సందర్భంలో కూడా ప్రైవేట్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ఫ్యాక్టరీ సౌకర్యాల కోసం ప్రస్తావించారు గానీ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఎలా కాపాడాలి,ఎలా నిలబెట్టాలి కనీసం మాట మాత్రం కూడా ప్రస్తావించలేదన్నారు. అనంతరం నిర్మలా సీతారామన్ ను కలిసినప్పుడు కూడా ప్రైవేటీకరణ పదం కాకుండా డిజ్ఇన్వెస్ట్మెంట్ మాట వెలుగులోకి వచ్చింది. మిట్టల్ కంపెనీకోసం స్టీల్‌ప్లాంట్‌ను బలిచేయడం తగదన్నారు. మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు అనుమతులు రద్దుచేయాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై స్పష్టమైన ప్రకటన మోడీతో చేయించకపోతే ఆయన పర్యటనను సిపిఎం అడ్డుకుంటుందని,విశాఖ ప్రజలు, కార్మికులు కూడా దానికి సిద్ధపడాలన్నారు.ఋషికొండపై 525 కోట్లతో అతిపెద్ద భవనాన్ని నిర్మించారు. ఇప్పుడు భవనంపై ప్రస్తుత ప్రభుత్వం ఏమి మాట్లాడలేదు. పకడ్బందీగా ఎంత డబ్బు వృధా చేశారో చెప్తున్నారు తప్ప దాన్ని దేనికి వాడుతారో మాత్రం స్పష్టం చేయాలన్నారు. ఇది ప్రజల ఆస్తి. ప్రజల హక్కు కాబట్టి ఋషికొండ మీద ఉన్న భవనాలను సైన్స్ మ్యూజియంగా మార్చాలని డిమాండ్ చేసారు.అప్పుడే అది అది ప్రజలందరికి ఉపయోగపడుతుందన్నారు. చంద్రబాబు నాయుడు మాట్లాడే డీప్ టెక్నాలజీ అది టెక్నాలజీ మ్యూజియం ఏర్పాటు చేసి ప్రజలకు సైన్స్ పై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సైన్స్ మరియు శాస్త్ర విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఉపయోగపడటంతో పాటు టూరిజం అభివృద్ధికి కూడా ఇది ఉపయోగపడుతుంది.పంచగ్రామాల గ్రామాల ప్రజలకు భూములపై హక్కులు లేవు.రెవెన్యూ గ్రామాలను తీసుకుపోయి దేవస్థానంలో కలిపేసి ఇప్పుడు మీకు పట్టాలు ఇవ్వము అని గత ప్రభుత్వము మరియు ప్రస్తుత ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తుంది.ఇది చాలా అన్యాయం వెంటనే గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా రిజిస్టర్ చేసి అక్కడ ఉన్న పట్టాలని అందించాలని, ఈ సమస్య 20 సం?లుగా తేల్చకుండా ఉంచారు.కావున వెంటనే ఈ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 20 లక్షల మంది ప్రజలు వాళ్లు నివసిస్తున్న ఇళ్లకు పట్టా హక్కులు లేవు. 163 సర్వే నెంబర్ లో ఈరోజు ఉదయం దాని పర్యటించిన సందర్భంలో దాదాపు 10 నెలలుగా ఇక్కడ ప్రజలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు వాటిని తొలగించేందుకు ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో కలిసి పని చేస్తుందని తెలుస్తుంది.అదే గనక జరిగితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన అన్నారు.ఇప్పటికీ రాష్ట్రంలో ఇల్లు లేనటువంటి వారు చాలామంది ఉన్నారు. జగనన్న కాలనీ 80 శాతం పూర్తి కాలేదు.10 ఏళ్ల క్రితం టిడ్కో ఇళ్ళ కోసం లోన్ తీసుకున్న వారికి బ్యాంకులో నోటీసులు ఇస్తున్నాయి ప్రభుత్వం వెంటనే ఈ లోన్లు అన్ని రద్దు చేయించి వారికి ఆయనను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము.చెరువుల ఆక్రమణలపై మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికమైన ఉన్నటువంటి తనిఖీలు చెరువులను ఆక్రమించారు.ఈ రోజున ప్రముఖ ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలో ధనవంతులు తాగే ఒక్క లీటర్ వాటర్ కోసం వందల లీటర్ల నీటిని వృధా చేస్తున్నారు.పేదవాడు తాగేందుకు ఒక లీటర్ నీళ్లు దొరక్కుండా ఇబ్బందులు పడుతుంటే దళితులు మాత్రం ఒక్క లీటర్ నీటి కోసం వందల లీటర్లను వృధా చేస్తున్నారు దీన్ని ఎవరు ప్రశ్నించడం లేదు. మరో ప్రశ్నకు సమాధానంగా వరదలు ఎక్కువగా రావటానికి కారణం పర్యావరణ నాశనం చేయడంతో పాటు దురాక్రమణలు చేయటం మాత్రమే సుప్రీం కోర్టు చేసిన అనేక కమిటీలు సైతం తేల్చిన విషయమేమంటే 80% మాఫియా,రియల్ ఎస్టేట్, కార్పొరేట్లు స్వాధీనం చేసుకున్నరు.ముద్రపు ఒడ్డున మత్స్యకారులు ఉండేటటువంటి ప్రాంతాలలో ప్రభుత్వ భూములన్ని అలాగే దురాక్రమణలకు గురవుతున్నాయి.ముద్రపు ఒడ్డున కోస్టల్ రీజియన్ ప్రకారం 20 మీటర్ల వరకు అనుమతులు ఇవ్వరాదు. కానీ పలు కార్పొరేట్ కంపెనీలు 20 మీటర్ల లోపటికి వెళ్లి వ్యర్థాలను వదులుతున్నారు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలు వీటి కంటే పెద్ద సమస్యలు చాలా ఉన్నాయి వాటి గురించి పోరాల్సిన అవసరం ఎంత్కెనా ఉంది. పర్యావరణాన్ని హాని కలిగిస్తున్నవి కార్పొరేట్ కంపెనీలు,తద్వారా అనే నీటి కొరత కూడా తీవ్రంగా ఏర్పడుతుంది. నీటిని ఒక వ్యాపార వస్తువుగా మార్చేస్తున్నారు. ఉచితంగా దొరికే నీరును నేడు అమ్ముకుంటున్నారు చెరువులను పేదలు ఎవరు కబ్జా చేయడం లేదు. ప్రజలకు ఇల్లు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైనందునే కాళీ స్థలాల్లో వారు కొన్ని సంవత్సరాలుగా ఇల్లు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు.

# నంద్యాల కూరగాయల మార్కెట్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల,డిసెంబర్ 29 (ప్రజాక్షేత్రం):**



దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా టిడిపి లో 80 లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నారని సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలను ఎల్లప్పుడూ పార్టీలో తగిన గుర్తింపు వుంటుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా నంద్యాల కూరగాయల మార్కెట్ లో హర్షద్ ,అజీమ్, అబ్బాస్,అన్వర్,మాబు, అబూబక్కర్, కరిముల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం టిడిపి కి కంచు కోట గా పేర్కొన్నారు.. ప్రతీ ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు 50వేల సభ్యత్వాన్ని నంద్యాలలో పూర్తి చేసామని తెలిపారు. ఎన్ఎండి ఫరూక్ గారి గెలుపు వెనక ప్రతి కార్యకర్తల కష్టం వుందన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలే తనకు ఆస్తి పాస్తులని ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. సభ్యత్వం రికార్డు స్థాయి లో నమోదుచేసి నంద్యాల నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూ.5 లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందన్నారు . నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సానుభూతిపరులకు పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో , పట్టణాల్లో అభివృద్ధి చేస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని అన్నారు. తెలుగుదేశం పార్టీపై ప్రజలు నమ్మకం ఉంచి ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరిచారని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు .పార్టీ సభ్యత్వాల్లో ఏమాత్రం వెనక పడకుండా నంద్యాల నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం ఎందుకు?

- అనుమతి లేకుండా 50 ఎకరాల్లో చెట్లను నరికితే వారిపై చర్యలేవి?
- గ్రామస్తులు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం ఎందుకు?



**కొండాపూర్,డిసెంబర్ 29 (ప్రజాక్షేత్రం):**

అటవీశాఖ అధికారులు అడవిని రక్షించాల్సిన వారు దాదాపు 50 ఎకరాల్లో మండల పరిధిలోని కొండాపూర్ మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రామంలో 150,222 సర్వే నెంబర్ లలో ఎలాంటి ఫారెస్ట్ అధికారుల అనుమతులు లేకుండా చెట్లను నరుకుతున్నారని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు బూతు మంత్రంగా ఫారెస్ట్ కానిస్టేబుల్ ఓ రోజు పంపించి మరో రోజు విచారణ చేసి తన చెల్లి తీసుకుంటామన్న ఫారెస్ట్ జిల్లా అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడంపై పలు అనుమానాలు వస్తున్నాయి. ఫారెస్ట్ అధికారికి వివరణ అడగగా 11వేల రూపాయలు జరిమానా వేసామని ఫోన్లో చెప్పడమే కానీ దానికి సంబంధించిన జరిమానా పత్రం పత్రికా విలేకరులకు పంపించడం లేదు. ఇకనైనా అధికారులు నిర్లక్ష్యం విడిచి అనుమతి లేకుండా చెట్లను నరికిన వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకొని వృక్షాలను కాపాడని గ్రామస్తులు కోరుతున్నారు.

# క్రీడాలతోనే శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుంది

## - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి

**వికారాబాద్,డిసెంబర్ 29 (ప్రజాక్షేత్రం):**



వికారాబాద్ పరిధిలోని శ్రీ సత్య సాయి సేవ సంస్థ యువజన విభాగం ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఎ పి కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధిగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి పాల్గొని విజేతలకు ట్రోఫీని బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ,ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలని,శారీరకంగా దృఢంగా ఉండటానికి ఆటలు ఆడాలని, క్రీడాకారులకీ తెలంగాణ ముఖ్య మంత్రి శ్రీ. ఏనుముల. రేవంత్ రెడ్డిమంచి ప్రోత్సహం అందిస్తున్నరని,ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సీఎం కప్ పేరుతొ ప్రతి జిల్లాలో పోటీలు నిర్వహించడం జరిగింది అని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువనాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్,సత్యసాయి సేవ సమితి కన్వినర్ డా సత్యనారాయణ గౌడ్, బస్వరాజ్, మహేష్, సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెల్మల్ స్వయంభు శివ మల్లన్న జాతర

**నిజామాబాద్, డిసెంబర్29(ప్రజాక్షేత్రం):**



నందిపేట్ మండల పరిధిలోని వెల్మల్ గ్రామంలో స్వయంభు శివ మల్లన్న జాతర ఉత్సవాలు ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్వయంభు శివ మల్లన్నను దర్శించుకొనుటకు చుట్టుపక్కల భక్తులు బోనాలు పసుపు బండారిలు తీసుకొని వచ్చి మల్లన్న ను దర్శించుకుంటారు.విడిసి అధ్యక్షులు లింగన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మల్లన్న జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించామని అన్నారు.శివ మల్లన్న ను దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కోరిన కోరికలు తీర్చే దేవుడని స్వయంభు శివ మల్లన్న అని పిలుస్తారు.గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఏ లింగం,ఎం నరేందర్,సభ్యులు రాజేశ్వర్, గంగాధర్,అశోక్,భోజన్న,రవి,మోహన్,శ్రీనివాస్,నాగన్న, గంగారం,భూమన్న,సాయన్న,బుచ్చన్న,గంగాధర్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు హాజరయ్యారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గుజ్జు వారి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గొజ్జి భాస్కర్, తంబాకు మహేష్,భీమన్న,మల్లేష్, మహేష్,ఆర్మూర్ మల్లేష్, పెద్ద మల్లయ్య,గంగాధర్,మహిపాల్, రాజేందర్, నవ కాంత్,నవకృష్ణ, శేఖర్, నడ్పిగంగారం,పెద్ద శ్రీనివాస్,సీడ్స్ శ్రీను,దేవన్న,మహి బ్రదర్స్,సమస్త మల్లయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న అలంకరణలు అపురూపం.

- సింహాద్రినాదుడు అత్యంత మహిమాన్వితుడు
- నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు




**ఎంవీపీ కాలనీ,డిసెంబర్ 29(ప్రజాక్షేత్రం):**

దేశంలోనే వరాహ నారసింహ అవతారాల కలయిక సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి ప్రత్యేకత అని అంతటి సింహాద్రి నాధుడు అత్యంత మహిమాన్వితులని మాజీ మంత్రి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో రూపొందించిన అప్పన్న అలంకరణలతో కూడిన 2025 నూతన క్యాలెండర్ ను ఆదివారం ఎంవీపీ కాలనీ లోని అయన నివాసం లో గంటా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ ఎంతో మహిమ గల సింహాద్రి నాధుడును దర్శించుకోవడం ఎంతో శుభకరము అన్నారు. ఏటా నిర్వహించే పలు ఉత్సవాల్లో అప్పన్న స్వామికి చేసే అలంకరణలు ఎంతో అపురూపమన్నారు.ఆయా అలంకరణలతో ప్రత్యేకంగా క్యాలెండర్ రూపొందించి ముద్రించడం వాటిని భక్తులు కు అందించడం అభినందనీయమన్నారు.ఈ క్యాలెండర్ భక్తులకు కనువిందు చేస్తుందని, ప్రతీ ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుందని గంటా ఆకాంక్షవ్యక్తము చేసారు.సింహాద్రి నాధుడు అలంకరణలతో రూపకల్పన చేసిన క్యాలెండర్ ను నిషితముగా పరిశీలించిన గంటా ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబుని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కళా ఆసుపత్రి అధినేత డాక్టర్ పివి రమణమూర్తి,పుష్కర గణేష్,డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ అధ్యక్షులు బత్తుల చిరంజీవి,కాపు సామాజిక వర్గం నాయకులు తోట దుర్గారావు,విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ అభిమానుల నుంచి ప్రాణహాని ఉందంటూ పోలీసులను ఆశ్రయించిన ఓయూ జేఏసీ నేతలు

- ఇటీవల సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటన
- అల్లు అర్జున్ నివాసంపై ఓయూ జేఏసీ నేతల దాడి
- అల్లు అర్జున్ కు క్షమాపణ చెప్పాలంటూ ఫోన్ కాల్స్ వస్తున్నాయన్న జేఏసీ నేతలు
- చంపేస్తామంటూ బెదిరిస్తున్నారని వెల్లడి
- పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



**హైదరాబాద్,డిసెంబర్29(ప్రజా క్షేత్రం):**

ఇటీవల సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో హైదరాబాదులో హీరో అల్లు అర్జున్ నివాసంపై ఓయూ జేఏసీ నేతలు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలపై జేఏసీ నేతలపై కేసు నమోదైంది. తాజాగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అల్లు అర్జున్ అభిమానుల నుంచి తమకు ప్రాణహాని ఉందంటూ ఓయూ జేఏసీ నేతలు పోలీసులను ఆశ్రయించారు. అల్లు అర్జున్ కు వెంటనే క్షమాపణ చెప్పాలంటూ తమకు బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయని విద్యార్థి జేఏసీ నేతలు ఓయూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చంపేస్తామని అల్లు అర్జున్ ఫ్యాన్స్ బెదిరించారని తెలిపారు. అల్లు అర్జున్ అభిమానుల పేరుతో ఇలాంటి బెదిరింపు కాల్స్ వందల సంఖ్యలో వచ్చాయని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఫోన్ నెంబర్లను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. తమను బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఓయూ జేఏసీ నేతలు పోలీసులను కోరారు.

## ఎలాంటి షరతులు లేకుండా వరి కొనుగోలు చేయాలి

- బిజెపి గద్వాల జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి



**సిందనూరు,డిసెంబర్29(ప్రజాక్షేత్రం):**

జోగులాంబ గద్వాల జిల్లా,అయిజ మండల పరిధిలోని సిందనూరు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను బిజెపి జిల్లా అధ్యక్షులు రామ చంద్రారెడ్డి పరిశీ లించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు మద్దతు ధర ఇస్తున్నారు వారికి సంబంధించి కొనుగోలుతోపాటు హ, పూరికోన కూడా కేంద్రమే భరిస్తుంది అదే విధంగా ఎలాంటి తరుగు లేకుండా కొనాలి అని కేంద్రం చెబుతుంది.కానీ రాష్ట్ర ప్రభుత్వం వారి అనుచరులు తరుగు హమాలి పేరుతో దోచుకుంటున్నారు.అదే విధంగా నెల అయిన కొనుగోలు చేయకుండా రైతులను వేధిస్తున్నారు.దాని వలన రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ఎందుకనగా వర్షం ఎప్పుడు పడుతుందో అనే భయంతో పందుల బెడద మేకల బెడద పశువుల బెడద ఈ రకంగా చాలా ఇబ్బంది పడుతున్నారు రైతుల పండించే అన్ని రకాల వరిని ఎన్నికల ముందు వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేస్తామని రైతుల ఓట్లు దండుకొని గద్దెనెక్కి ఈరోజు చూస్తే కేవలం ఒక రకం వడ్లకు మాత్రమే 500 బోనస్ ఇచ్చి మ్యాచర్ పేరుతో రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.ఇదే విధంగా రైతులను వేధిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కచ్చితంగా రైతులు బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ గౌడ్,బూతు అధ్యక్షులు నరసింహులు, రఘు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.